

వివరాలు మెయిన్‌లో

**కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరపాలి**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 02 జూలై , 2025 | పేజీలు : 06


# ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యసేవలు

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను ఆరా తీశారు. ప్రసూతి రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక వసతుల కొరత ఉందని త్వరలోనే నూతన భవనం ప్రారంభమైతే హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.ఆసుపత్రి కి రోజు 300 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని, ఆసుపత్రిలో క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యంగా వైద్య సేవలు అందించడమే కాకుండా ఆసుపత్రికి రాలేని క్యాన్సర్ రోగుల కు వారి ఇంటికి వెళ్లి వైద్య సేవలు అందించడం అభినందనియం, అలాగే డయాలాసిస్ రోగుల కు రోజు 26 మందికి రాత్రి 1 వరకు సేవలు అందిస్తున్నారని, ప్రసూతీ విభాగం లో కూడా పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయాన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలకు సంతృప్తిని చ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రిలో అన్ని వసతులు ఉంటే ప్రజలకు బాగుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులు ఆర్థికంగా వెనుకబడిన వారే వస్తుంటారని వారికి సరైన వైద్యం అందిస్తున్న వైద్యులను అభినందించారు. రోజు రోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఆసుపత్రి సేవలు అందడం లేదని ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిని అందుబాటు లోకి త్వరలో తీసుకు రానుందని తెలిపారు. ఎక్కడ మెరుగైన వైద్య సేవలు అందుతాయని ప్రజలు అనుకుంటారో దురాన్ని సైతం లెక్కచేయకుండా వెళ్లి వైద్య సేవలు పొందుతారన్నారు. ఇప్పుడున్న పరిస్తుతుల్లో ఉన్న సేవలు వినియోగించు కోవాలని త్వరలో మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, తాహిశిల్దార్ విరాబాయి, ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ చిన్నా నాయక్, డిఈఓ సత్యనారాయణ, ఎంఈఓ గురువారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాశం రాజు, వైద్యులు అలివేలు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# శిథిల భవనాల్లో నివాసం మానండి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వర్షాకాలం రాబోతున్న తరుణంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తక్షణం ఖాళీ చేసి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి అన్నారు. మంగళవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక 27వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరెడ్డి మాట్లాడుతూ, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల్లో నివసించడం ప్రమాదకరమని, శిథిల భవన యజమానులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులు నివారించుకోవాలన్నారు. గృహ, వాణిజ్య, వ్యాపార సంస్థల వారు తమ చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని సూచించారు. వ్యాపార సంస్థల నుండి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేసే ప్రక్రియ కొనసాగుతోందని, శిథిల భవనాల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇ.ఇ.కిరణ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ.ఇ.తిరుమలయ్య, ఆర్ .ఐ లుజాన్పటినాగయ్య ,శ్రీనివాస్ ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత,బాషు మియా,సయ్యద్ సమ్మి 27 వ వార్డు అధికారి నందిని పాల్గొన్నారు.



# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** వార్డు అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలు పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. మంగళవారం 100 రోజుల ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్స్, సిబ్బందితో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డు ఆఫీసర్స్ ప్రతి రోజు వార్డులలో పర్యటించి వార్డులో ప్రజల సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. బిల్ కలెక్టర్ మరియు వార్డు ఆఫీసర్స్ సమన్వయం చేసుకుంటూ కలిసి వార్డులలో ప్రజలకు అందుబాటులో ఉండవలిసినదిగా ఆదేశించారు. వార్డులలో నీటి సమస్య, లైట్స్, చెత్త ట్రాక్టర్ 2 రోజులకు ఒకసారి వచ్చే విధముగా చూడాలని చెప్పారు. వర్షాకాలం మొదలవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో మురుగు నీరు నిల్వ ఉన్న దగ్గర ఆయిల్స్ బాల్స్‌ను ఉపయోగించి శుభ్రత పాటించాలన్నారు. సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ తప్పక నిర్వహించాలన్నారు. వార్డులో ఆర్‌పిలు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ లింగస్వామి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్‌సి, ఎస్ టి,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి ,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు,ఎం ఎల్ సి లు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరుకానున్న ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించనున్న ఉదయాదిత్య భవన్ ను సందర్శించి డయాస్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా సమీక్ష సమావేశానికి ఆయా జిల్లాల వారీగా సమీక్షించే అంశాలపై నోట్స్ తయారీ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ , తదితర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు 6 కోట్ల రూపాయల వ్యయంతో టిటిడిసి వద్ద నిర్మించిన నూతన ఆర్అండ్‌బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా అక్కడ అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఆమె ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.ఆమె వెంట ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ బి.వెంకటేశ్వరరావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఫణిజా, గణేష్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుణ్య,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు ఉన్నారు.





## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'డాక్టర్స్ డే'

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** డాక్టర్స్‌డే వేడుకలను మంగళవారం జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మునీర్‌అహ్మద్ షరీఫ్ వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందించి మాట్లాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మనిస్తారని అన్నారు. అందుకే వైద్యులను దేవుళ్లతో పోలుస్తారని అన్నారు. కరోనా సమయంలో అవిశ్రాంతంగా సేవలందించి లక్షల మందిని కాపాడారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ హెచ్‌వో కేస రవి, వైద్యులు జె.రాజు, ఇంటూరు శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీ, తులసీరామ్, విజేందర్, నాగు, పున్నారావు, నాగునాయక్, శ్రీనివాసరాజు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏడీఈ రవికుమార్ అన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని అవంతీపురం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారులకు, సిబ్బంది విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో, వ్యాపార సముదాయాల్లో విద్యుత్ లైన్లు ప్రమాదభరితంగా ఉన్నట్లయితే విద్యుత్‌శాఖకు తెలియచేయాలన్నారు. అనంతరం వినియోగదారులు, సిబ్బందిచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ అమర్‌సింగ్, యయాతిరాజు, రాజేశ్వర్‌రావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 9న సార్వత్రిక సమ్మె

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మికుల సంక్షేమం కోసం ఈనెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరికి విద్యా, వైద్యం ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, గౌతంరెడ్డి, రామ్మూర్తి, పాండు, రవినాయక్ పాల్గొన్నారు.



# చింతపండు చోరీ ఘటనపై విజిలెన్స్ విచారణ

### సిపిఐ డిమాండ్



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట దేవాలయంలో మే 28వ తేదిన జరిగిన చింతపండు దొంగతనంపై విజిలెన్స్ విచారణ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్ సహాయ కార్యదర్శి పేరబొయిన మహేందర్ డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దేవస్థానంలో ఉన్నటువంటి ప్రసాదం తయారు చేసే కేంద్రం బాధ్యులపై కాకుండా కింది స్థాయి ఉద్యోగులపై చర్యలు తీసుకొని చేతులు దులుపుకున్నారన్నారు. దేవాలయంలో ఎలాంటి ఘటనలు జరిగిన ఆయా శాఖల యొక్క పై స్థాయి అధికారులు కాకుండా కిందిస్థాయి వారిని బలి చేయడం అలవాటుగా మారిందన్నారు. పై స్థాయి అధికారుల హస్తం లేకుండా కింది స్థాయి వారు ఎలా చేస్తారన్నారు. ఫైవ్ మెన్ కమిటీ మరియు హై లెవెల్ కమిటీ రెండు నివేదికలను బహిర్గతం చేయాలన్నారు. చింతపండు చోరీ ఘటననే కాకుండా దేవస్థానంలో చాలా అవినీతి ఆరోపణలు ఉన్నాయని వాటిపై వెంటనే విజిలెన్స్ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు గారితో అసెంబ్లీలో చర్చకు వచ్చేలా చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబొయిన బంగారు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరెటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు ప్రాధాన్యత కల్పించాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని మాల మహానాడు మండలాధ్యక్షులు జువ్వి నర్సింహ, ప్రధాన కార్యదర్శి సంగెమ్ నర్సింగరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండలం చింతలగూడెం దామెర తంగడపల్లి గ్రామాల్లో మాల మహానాడు గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పదవులలో మాలలకు ప్రాధాన్యత కల్పించడం లేదని ఆరోపించారు.. ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. మాలలు తమ హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. చింతలగూడెం అధ్యక్షుడిగా ఆవుల గణేష్, ఉపాధ్యక్షుడుగా కట్ట రాజు ప్రధాన కార్యదర్శి జువి యాదయ్య, దామెర అధ్యక్షుడిగా సాతిరి భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా సాతిరి సురేష్, తంగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇటీకమల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా లక్కు నర్సింహా కమిటీ కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల లింగస్వామి, కట్ట శంకరయ్య, జువ్వి రఘుపతి, దౌడీ యాదగిరి, జువ్వి శివ, గోలి స్వామి, నామ బాలరాజు, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్ వల్లబోతు భాస్కర్ పాల్గొన్నారు.

# బిజెపికి బిసిలపై ఉన్న కపట ప్రేమ బయటపడింది



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక ద్వారా బీజేపీకి బీసీలపై ఉన్న కపట ప్రేమ బయటపడిందని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు కోసం బీసీల అభివృద్ధి కట్టుబడి ఉన్న పార్టీ అని చెబుతూ ముఖ్యమంత్రి అభ్యర్థి బీసీ అని ప్రకటించిన బీజేపీ నిజ స్వరూపం అధ్యక్షుని ఎన్నిక సమయంలో బయటపడిందన్నారు. తెలంగాణాలో బీజేపీ పార్టీ బలోపేతానికి బీసీ నాయకులు మాత్రమే కృషి చేసినప్పటికీ అగ్రకులాల వారికి అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. చాలాకాలంగా బీసీలకే అధ్యక్ష పదవి అని ఊదరగొడుతూ బీసీల సెంటిమెంట్‌ను వాడుకోని అనూహ్యంగా అగ్రకులాల వారికి కట్టబెట్టడాన్ని బీసీల అణచివేత దోరణిగా అభివర్ణిచారు. బీసీ నాయకులు వారి పదవులు పట్టుకోని వేలాడకుండా బీసీ వాదం, బీసీల అభివృద్ధి, బీసీ రాజ్యాధికారం కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో కర్నాటి శివరామకృష్ణ, గుణగంటి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపకరణాల కోసం దరఖాస్తుల గడువు పెంపు



**ప్రజాపక్షం/యాదాద్రి :** దివ్యాంగుల సహకార సంస్థ ద్వార 2024/2025 సంవత్సరానికి గాను జిల్లాలోని వివిధ వర్గాల దివ్యాంగులకు ఉచితంగా రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ వెహికల్స్ 49, బ్యాటరీ వీల్ చైర్స్ 15, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్ 20, బ్యాటరీ మినీ ట్రెండింగ్ ఆటోవెహికల్ 1, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ వీల్ 5, లాప్టాప్ డిగ్రీ స్టూడెంట్స్ 16, లాప్టాప్ హయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ 7, టాబ్స్ 12.5G స్మార్ట్ పోన్స్ 2, ట్రై సైకిల్స్ 6, వీల్ చైర్స్ 6, క్రచ్చెస్ 25, ఇయరింగ్ ఎయిడ్ 2, వాకింగ్ స్టిక్స్ 25, స్మార్ట్ కేన్స్ 12, ఏంసీఆర్ చెప్పల్ 12 సహాయ ఉపకరణాలు ఉచితంగా మంజూరు చేయడానికి జిల్లాలోని అర్హత కలిగిన దివ్యాంగులను వారికి కావాల్సిన ఉపకారణాల కొరకై https://tgobmms. cgg. gov.in ఆన్లైన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవడానికి ముగింపు తేదీని 27.06.2025 నుండి 05.07.2025 వరకు పెంచడం జరిగిందని తెలుపుతూ ఇట్టి అవకాశాన్ని దివ్యాంగులందరూ ఉపయోగించుకోవాల్సిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.నరసింహ రావు, జిల్లా మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారు కోరారు.



## ప్రతి ఒక్కరూ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం ప్రతి ఒక్కరు వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండలం పోల్యానాయక్‌తండాలో వెంకటేశ్వర స్వామి ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు జర్పుల లోక్యానాయక్, మండల ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రావు, మోహన్‌కృష్ణ, వెంకట్రామ్, శివ, రాములు, మాజీ ఎంపిటిసి బలవద్దిరాజ్, కృష్ణ, తులసిరాం, బాలు, జంగయ్య, శ్రీను, సక్య, శోభన్, కోట్య తదితరులు ఉన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలోమంగళవారం లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి అనే సంఘాన్ని మారోజు వీరన్న స్థాపించడం జరిగిందని, ఈ సంఘం ద్వారా అనేక ఉద్యమాలను సాధించి, మా తండాలో మా రాజ్యం, మేమెంతో మా వాటంతా అనే నినాదంతో మొదలైన ప్రయాణం తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయడం కీలకపాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్, సురేష్ నాయక్, జిల్లా నాయకులు, నరేష్ నాయక్, శ్రీకాంత్, శ్రీను, విజయ్, తిరుపతి, హనుమంత్, వీరు నాయక్, సందేశ్, నరేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని బుక్‌లెట్‌న ఆవిష్కరించి మాట్లాడారు. పోరాటాల సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నూతన నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జూలై 9న జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాసాల రమేష్, కొల్లూరు నాగరాజు, గొరిగె మల్లేష్, నూకల సైదులు, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, బుడ్డా ప్రసాద్, అంకమ్మ, రాజు, నాగరాజు, తన్నీరు దుర్గారావు, కృష్ణారావు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదం నుండి కాపాడిన 108 సిబ్బంది

**ప్రజాపక్షం/వేములపల్లి;** మండల రెవెన్యూ శివారు ప్రాంతమైన ఇసుక బాయ్ గూడెంలో విద్యుత్తు ప్రమాదానికి గురైన చంద్రయ్య ను 108 సిబ్బంది కాపాడారు. వివరాల ప్రకారం వ్యవసాయ పొలం దగ్గర మోటార్ బిగించడానికి చేసే ప్రయత్నంలో 11 కెవి లైన్ తగలడంతో చంద్రయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు ఫోన్ కాల్‌తో స్పందించిన మిర్యాల గూడ 108 సిబ్బంది ఈఎంటి వేలిజాల సైదులు పైలట్ పగిళ్ల జానకి రాములు స్థానిక ప్రదేశానికి వెళ్లి ప్రమాదం నుండి కాపాడారాని తెలిపారు.

# బుద్ధవనం ప్రత్యేక అధికారిగా లక్ష్మయ్య

**ప్రజాపక్షం/నందికొండ:** బుద్ధవనం ప్రత్యేక అధికారిగా మల్లెపల్లి లక్ష్మయ్యను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2016 నుంచి 2024 వరకు ప్రత్యేక అధికారిగా పనిచేసిన మల్లేపల్లి లక్ష్మయ్య కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ప్రత్యేక అధికారిగా నియమితులయ్యి మరో రెండేళ్లు ఈ పదవిలో కొనసాగనున్నారు.గతంలో బుద్ధ వనం అభివృద్ధికి ఎంతగానో కృషిచేసిన లక్ష్మయ్యను తన కృషిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రత్యేక అధికారిగా నియమించింది.

# నందికొండ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు



**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ నూతన మున్సిపల్ కమిషనర్‌గా గురులింగం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో సంగారెడ్డి జిల్లా జోగిపేట మున్సిప ల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన శ్రీనివాస్ నందికొండ మున్సిపాలిటీకి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన దండు శ్రీనివాస్ చిట్యాల కు బదిలీ అయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

# బిజెపిని విమర్శించే స్థాయి బీర్ల ఐలయ్యకు లేదు

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : బిజెపి పార్టీని విమర్శించే స్థాయి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు లేదని బిజెపి పార్టీ తుర్కపల్లి మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రామ చందర్ రావు గత 40 సంవత్సరాలుగా బిజెపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కష్ట కాలంలో పార్టీని నిలబెట్టుకుంటూ, నక్సలైట్లతో పోరాడి పార్టీని నిలబెట్టారని, గతంలో ఎన్నో పదవులను బాధ్యతగా నిర్వర్తించి, అడ్వకేట్ గా పార్టీకి, కార్యకర్తలకు అండగా ఉన్నారని అన్నారు. అలాంటి గొప్ప నాయకుని గురించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడడం సరికాదని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ము లేకనే తెలుగుదేశం పార్టీ అధ్యక్షున్ని తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షున్ని చేసుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, నాయకులు బొల్లు నరసింహ యాదవ్, రమేష్ నాయక్, ఏడుమూల ఆంజనేయులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రం నందు సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేటలోని వైద్యులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దాదాపు 20వేల మందిని కలిసి వారికి సహాయం అందించే కార్యక్రమం ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని నేత్రదానం కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేస్తున్నామని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేటలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, డాక్టర్ సుధీర్ కుమార్,డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ మీలా సందీప్,డాక్టర్ పటేల్ యశ్వంత్ రెడ్డి, డాక్టర్ బదుగుల యశ్వంత్, డాక్టర్ కోమిటి రామకృష్ణ డాక్టర్ మహేష్, డాక్టర్ మౌనిక రెడ్డి, డాక్టర్ బండారు సుమ, డాక్టర్ బొమ్మిడి క్రాంతిలను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమెంటలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట సెక్రటరీ గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు, రీజినల్ చైర్మన్ కొండ సతీష్ ,జోన్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, సెక్రటరీ బెజగం ఫణి, ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, సెక్రటరి వుప్పల రాజేంద్రప్రసాద్, జిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నూకల వెంకటరెడ్డి, డిస్టిక్ కోఆర్డినేటర్ రాజా, ప్రోగ్రాం కన్వీనర్ వాంకుడోతు వెంకన్న, శివరాత్రి రవి, అండెం వెంకన్న, మిర్యాల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అంటే బిఆర్ఎస్ నాయకులకు గుబులు



**ప్రజాపక్షం/మోటకొండూర్** : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును చూస్తే భారతీయ రాష్ట్ర సమితి నాయకులకు భయం పట్టుకున్నదని అందుకే ఈ మద్యకాలంలో చంద్రబాబు పై అవాకులు చెవాకులు పెళుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు జిరిపోతుల కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూర్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా మండల పార్టీ అధ్యకుడు అనంతుల నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన మోటకొండూర్ మండల, గ్రామ కమిటీ ఎన్నికలలో పాల్గొని ప్రసంగించారు. ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి రేగు బాల నర్సయ్య మాట్లాడుతూ నియోజకవర్గములో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడుగా అనంతుల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం అంజయ్య, ఉపాధ్యక్షుడుగా మంగా శ్రీను, కార్యనిర్వహక కార్యదర్శులుగా బొట్ల రామచంద్రు, వంగపల్లి నర్సయ్య, కార్యదర్శులుగా దూదల కొమురయ్య, బోట్ల మంగపతి, చామల శ్రీనివాసరెడ్డి, ఆనంతుల సతిరెడ్డి, కోశాధికారిగా సింగిరెడ్డి పద్మారెడ్డీ ఏక గ్రేవంగా ఎన్నుకున్నారు. మోటకొండూరు గ్రామ కమిటీ అధ్యక్షుడుగా దేవరకొండ సత్యనారాయణ చారి, ఉపాధ్యలుగా బోట్ల జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా బోట్ల రాములు, కార్యనిర్వహక కార్యదర్శులుగా గడ్డం వెంకటయ్య, బోట్ల నాగులు, వద్దెబోయిన కృష్ణ, కార్యదర్శులుగా జంపాల ఆత్మారావు, మహ్మద్ జహంగీర్, ఎత్తరి దుర్గయ్య, కోశాధికారిగా తండ రాములు ఏక గ్రివంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యాదగిరి గుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, బోట్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గ ఏర్పాటుకు పోరాటం




**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట నియోజకవర్గంగా తిరిగి ఏర్పడాలని పలువురులు అఖిలపక్ష నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సాధన సమితి సమావేశం రెబ్బాసు రాములు అధ్యక్షతన నిర్వహించగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 1952లో రామన్నపేట నియోజకవర్గంగా ఏర్పడిందన్నారు. రామన్నపేటలో అన్ని సౌకర్యాలు కలిగి ఉందని అయినప్పటికీ నియోజకవర్గం ఇక్కడి నుంచి వెళ్లిందన్నారు. అప్పటి నుంచి నియోజకవర్గం కాస్తా మండలంగా మారిందన్నారు. మండల కేంద్రంలో ఉండాల్సిన రెవెన్యూ డివిజన్, డీఎస్పీ ఆఫీస్‌తోపాటు పలు రకాల కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లాయన్నారు. నియోజకవర్గంగా ఏర్పాటు చేయడంలో మన నాయకులు విఫలమయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నందున 2026 డిసెంబర్ వరకు ప్రభుత్వం నివేదిక పంపాలని, తిరిగి రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేసేందుకు ఈ ప్రాంత పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. రామన్నపేటకు నియోజకవర్గంగా కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నందున ఆ మేరకు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె.చాంద్, బీజేపీ రాష్ట్ర నాయకులు కన్నెకంటి వెంకటాచారి, బీజేవైఎం నాయకులు లక్ష్మ ణ్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు వనం చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు జమీరొద్దిన్, కాంగ్రెస్ నాయకులు గొలుసుల ప్రసాద్, బొడ్డుపల్లి లింగయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి.ఫజల్, టీడీపీ నాయకులు పోషబోయిన మల్లేశం, రాములు, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్, మండల అధ్యక్షుడు బందెల రాములు, నాయకులు మల్లేశం, శేఖర్, కిరణ్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎర్ర రమేష్‌గౌడ్, నాయకులు శ్రీరామోజు నరసింహాచారి, సీపీఎం నాయకులు ఎస్కె.మన్సూర్ నాయకులు గంగాపురం యాదయ్య, వరికొప్పుల గోపాల్, నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీతకు సన్మానం

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ జీవిత చరిత్రపై డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించి ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ పాల్కే అవార్డును పొందిన చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మరియు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు చిరాందాసు ధనుంజయను మంగళవారం విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి అధ్యక్షతన కాలనీవాసులు, పట్టణ ప్రముఖులు చిరందాసు ధనుంజయ భ్రమరాంబ దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మండల సుభాష్ చంద్ర చారి, మాజీ అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, మాజీ కౌన్సిలర్లు తాడూరి శిరీష పరమేష్, పోలోజు శ్రీధర్ బాబు, కాలనీ కోశాధికారి వనం రాజు, ప్రతినిధులు ముటుకుల్లోజు ప్రభాకర్ చారి, ముత్యాల సత్తిరెడ్డి అందోజు నాగభూషణం చారి, దాడి సురేందర్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# పొదుపుతోనే ఆర్థిక ఎదుగుదల




**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని దత్తయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి జనసురక్ష కార్యక్రమనికి ముఖ్య అతిధిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్‌డిఎం శివ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థికం ఎదగాలి అంటే ముందుగా వచ్చే ఆదాయం నుండి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవాలన్నారు. ఆ పొదుపు ఆర్‌బిఐ గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే చేసుకోవాలని, ప్రవేట్ వ్యక్తులను గని సంస్థలను గని నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు ఆఫీసర్స్ వంశీ, నగేష్, సాయి కుమార్, మాజి సర్పంచ్ వీసం రాజయ్య, మాజి ఉపసర్పంచ్ ఎరుకల వెంకటేష్ గౌడ్, మదర్ డైరీ చేర్మన్ గిద్దె సుధాకర్, గ్రామ పెద్దలు దేవరుప్పుల మల్లేష్, మాధవరం రాజయ్య, కొండం వెంకటేష్ గౌడ్, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, ఆర్థిక అక్షరాష్యత కేంద్రం కౌన్సిలర్స్ నాగరాజు, ఆకుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్ష విరమణ..

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని కోరుతూ పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మ ణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కొంక లక్ష్మీ నారాయణ రెండు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షను సంబంధిత శాఖ నుండి స్పష్టమైన హామీ రావటంతో మంగళవారం విరమించారు. చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ చొరవతో చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి 15 రోజులలో వ్యవధిలో పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్లి 2 లక్షల రుణమాఫీ చేసేందుకు కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు చెప్పారు. పోచంపల్లి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, చేనేత జన సమాఖ్య అధ్యక్షులు చింతకింది రమేష్, మంగళంపల్లి శ్రీహరి చేనేత కార్మికులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.



# 14 నుంచి విద్యుత్ ఆర్టిజన్‌ల సమ్మె సైరన్



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: విద్యుత్ ఆర్టిజన్ ల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 14 నుంచి చేపట్టే విద్యుత్ ఆర్టిజన్ ల సమ్మె సైరన్ ను విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ చైర్మన్ మేడె మారయ్య పిలుపునిచ్చారు. ఆర్టిజన్ విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మెకు సంబంధించి సూర్యాపేట జిల్లా ఆర్టిజన్ కార్మికులు మంగళవారం టీజీఎస్‌పిడీసీఎల్ సూర్యాపేట సర్కిల్ ఆఫీస్ నందు సర్వసభ సమావేశం నిర్వహించి మాట్లాడారు. యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్లకు అతీతంగా జూలై 14 వ తేదీ నుండి సమ్మెలో పాల్గొనాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకు రావడం అన్యాయమని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మగౌరవనికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని పేర్కొంటూ జూలై14 తేదీ నుండి విధులను బహిష్కరించి ముక్త కంఠంతో సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిజన్ అనే ఒక ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచారని వాపోయారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ యూనియన్ నాయకులు రెహమాన్, దయాకర్ రెడ్డి, మురహరి, రామస్వామి, రాఘవ గోపికృష్ణ, నాగయ్య, యాకయ్య, రమేషు, చారి, రవీంద్ర చారి, పరమేశు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుల సమస్యల పరిష్కారం కోసం అర్చక ఉద్యోగ జెఎసి పనిచేస్తుంది



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: రాష్ట్రభుత్వాలు ఏదైనా అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్రంలో 13000 అర్చకులు ఉద్యోగులు దుప దీప నైవేద్య అర్చకులు సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తామని తెలంగాణ అర్చక ఉద్యోగ జెఎసి చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పట్టణ కేంద్రంలో గల అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ పదవి విరమణ సందర్భంగా 300 మంది పాల్గొని ఆత్మీయ సత్కారం నిర్వర్తించి వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ శర్మ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ధూప దీప నైవేద్య పథకానికి గతంలో 2500 ఇస్తే తెలంగాణ అర్చక సమాఖ్య పక్షాన 6000 రూపాయలు అదేవిధంగా పదివేల రూపాయల వరకు పెంపొందించుకొని గ్రామీణ ప్రాంతాల్లో అర్చకులకు న్యాయం చేయడం జరిగిందని అదేవిధంగా ధూప దీప నైవేద్య అర్చకులకు స్కీం అనే పదాన్ని తొలగించి ఒక పేస్కేల్ ఏర్పాటు చేసి దేవాదాయ శాఖలో పూర్తిగా విలీనం చేయించి ఉద్యోగ భద్రత కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు.అర్చక వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు కాందూరి కృష్ణమాచారి మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కమిషనర్ వెంకట్రావు ప్రత్యేక చొరవ చూపి అర్చక వెల్ఫేర్ బోర్డు నుండి తీర్మానాలు ప్రవేశ పెట్టగా పది తీర్మానాల్లో 8 తీర్మానాలు ఆమోదం పొందాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కమిషనర్ భాస్కర్ జక్కాపురం నారాయణస్వామి ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనగుల రత్నాకర్,జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పరాశరం రవీంద్ర చారి, అగ్నిహోత్రం చంద్రశేఖర్ శర్మ, కాందూరి కృష్ణమాచారి,జక్కాపురం నారాయణస్వామి, ఆలక్ష్మణ రావు,శంకరమూర్తి శ్రీకాంత్ స్వామి,వాసుదేవ శర్మ,పెన్నా మోహన్ శర్మ,పోతులపాటి రామలింగేశ్వర శర్మ,అర్చకులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ రంగా రావు ,వెంకట్ నారాయణ, పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

ప్రజాపక్షం/డిండి; కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా సంఘాలకు ప్రాధాన్యత కల్పిస్తుందని డిఆర్డీవో పిడి వై. శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గుండ్లపల్లి మండల మహిళా సమాఖ్య రెండు రోజులు శిక్షణ కార్యక్రమానికి హాజరైన పిడి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు వడ్డీలేని రుణాలు, అద్దె బస్సులు, సోలార్ ప్లాంట్‌లు, డ్రోన్‌లు, ప్రమాద బీమా, లోన్ బీమా, ఎస్ఈఆర్‌పి(పేదరిక నిర్మూలన) అంశాలపై పిడి వివరించారు. సంఘ బంధం ఓబి(అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి) పదాధికారుల శిక్షణలో వారి విధులు, బాధ్యతలు, సామాజిక అంశాలు, సంఘ జీవనోపాధుల పెంపుపై సుదీర్ఘంగా వివరించారు. అనంతరం పిడి శేఖర్‌రెడ్డిని మహిళలు ఘనంగా శాలువాతో సత్కరించారు. శిక్ష ణ ఎంఎస్ అధ్యక్షురాలు ఎనమల్ల అనిత, కార్యదర్శి జయమ్మ, కోశాధికారి షబానా, ఏపిఎం పురుషోత్తం, సిసిలు లక్ష్మ య్య, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మల్లేష్, సెర్ప్ సిఆర్‌పిలు వజ్రమ్మ, పూలమ్మ, అకౌంటెంట్ శారద, కంప్యూటర్ ఆపరేటర్ పీటర్ హాజరయ్యారు.





# మండల సమీక్షా సమావేశం

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల సమీక్షా సమావేశం మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, సిమెంట్, సీకు వంటి మెటీరియల్స్‌ను ఎక్కువ ధరలకు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లకు మెటీరియల్‌ను సరఫరా చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో, ఎంఆర్‌వో హరికృష్ణ, ఏఎస్ఐ ప్రకాష్, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఉషారాణికి మెడికల్ ఆఫీసర్ అవార్డు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి కలెక్టర్ ఇలా త్రిపాఠి, డిఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో ఉత్తమ మెడికల్ ఆఫీసర్ అవార్డును అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఉత్తమ మెడికల్ ఆఫీసర్ అవార్డు రావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, హెల్త్ అధికారులు డాక్టర్ ఉషారాణిని అభినందించారు.

# నోట్ బుక్స్ పంపిణీ



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల పరిధిలోని జోగ్యతండా వద్ద ఉన్న తెలంగాణ సోలిడార్ బధిరుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం శ్రీ వాత్సల్య వల్లి ఫౌండేషన్ వారు నోట్ బుక్స్, బ్యాగులు, పెన్నులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు జయమాధురి, జనరల్ సెక్రటరీ అబ్బురి హృతిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కోళ్ళ సుజాత, పాఠశాల సిబ్బంది వినోద్, చంద్రయ్య పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి మృతి బాధాకరం

ప్రజాపక్షం/డిండి; డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన దగ్గు లక్ష్మీ దేవి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎంఎల్‌వి రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం కామేపల్లి గ్రామంలో లక్ష్మీ దేవి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు, పాల్గొన్నారు.





# పండగలా వ్యవసాయం

ప్రజాపక్షం/దేవరకొండ; ప్రజా పాలనలో పండగలా వ్యవసాయం విస్తరిస్తుందని రైతు సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ డివిజన్‌లోని మండలాల్లో ఎంపిక చేసిన రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా నేషనల్ ఫుడ్ సెక్యూరిటి మిషన్ పథకంలో భాగంగా జొన్నలు, కందులకు సంబంధించిన విత్తన చిరు సంచులను రైతులకు అందజేశారు. ఏడిఏ శ్రీలక్ష్మి , మండల వ్యవసాయ అధికారులు రవికుమార్, లక్పతి, పాండు, జానకి రాములు, ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ నరసింహారెడ్డి, మండల విస్తరణ అధికారులు, అభిలాష్, అనంతలక్ష్మి , రైతులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకే మెటీరియల్



ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి కావలసిన మెటీరియల్ లబ్ధిదారులకు తక్కువ ధరలో సమకూర్చాలని స్థానిక తహశీల్దార్ దేశ్య తెలియచేశారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మోతిలాల్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మార్వో మాట్లాడుతూ స్టీలు, సిమెంటు, ఇటుక, సప్లైచేసేవారు, మేస్త్రీలు మార్కెట్ ధర కంటే ఎక్కువ లబ్ధిదారుల నుండి వసూలు చేయకూడదని, ఒకవేళ ఎవరైనా నియమ నిబంధనలు ఉల్లంగించి ఎక్కువ ధరలు వసూలు చేస్తే చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ప్రభుత్వం ఆదేశించిన కొలతల ప్రకారం బేస్ మెట్ 400 నుండి 600 అడుగుల వరకు మాత్రమే నిర్మించాలని, 12 mm స్టీల్ రాడ్లను మాత్రమే పిల్లర్లకు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, హౌసింగ్ ఏఈ స్వర్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, మెటీరియల్ సప్లై దారులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు హేయమైన చర్య

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై ఓర్వలేక కొన్ని మీడియా ఛానల్స్ పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేయడం హేయమైన చర్య అని అలాంటి ప్రచారాలను ప్రజలు విశ్వసించరని కొట్టిపరేశారు. మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుత్తి బాల శంకర్ చామల యువసేన, ప్రజాసేవే ధ్యేయంగా, పార్లమెంట్ వేదికగా, నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న యువ ప్రజానాయకుడు ఎంపీ చామలకి వస్తున్న ప్రజాధరణ చూసి కొంతమంది వ్యక్తులు అదృష్ట శక్తులు కావాలని, అసత్య వార్తలు రాయడమే కాక కొన్ని చానల్స్ వార్తా కథనాలను ప్రసారం చేస్తున్నాయని మండిపడ్డారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు సీజనల్ వ్యాధి మందులతో పాటు అన్ని రకాల మందులు, టీకాలు అందుబాటులో ఉంచాలని ఐద్వా కమిటీ సభ్యురాలు జిట్ల సరోజ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఐద్వా ఆద్వర్యంలో సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు రోగులు వాడవలసిన షుగర్, బిపి వంటి ఇతర మందులు లేకపోవడం వల్ల పేదల ఆరోగ్యం ఇబ్బందుల్లో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో తగిన మందులు, ఇంజక్షన్‌లు వెంటనే సరఫరా చేయకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన చేయవలసి వస్తుందని ఆరోగ్యశాఖను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రుద్రారపు పార్వతమ్మ, రేణుక, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పవిత్రమైన వృత్తి వైద్య వృత్తి



నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని, ఆరోగ్యమే మహాభాగ్యమని మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృధా అని, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందని అన్నారు. డాక్టర్ వృత్తిని ఇతర వృత్తులతో పోల్చుకోలేమని తెలిపారు.జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన డాక్టర్లను శాలువా జ్ఞాపికలతో సన్మానించారు. భవిష్యత్తులో జిల్లా ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాల్సిందిగా ఆమె కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇతర డాక్టర్లు ఉన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి :** ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా భువనగిరి పట్టణంలోని కేకే నర్సింగ్ హోమ్ డాక్టర్ కిరణ్మయి గనికాలజిస్ట్‌ని, శ్రీనివాస నర్సింగ్ హోమ్ డాక్టర్ అఖిల జనరల్ ఫిజిషియన్‌ని ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి మొక్క బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ లావణ్య సెక్రటరీ వెంకమ్మ, ఐఎస్ఓ సుభాషిని ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ జయశ్రీ, సుమిత్ర, సభ్యులు ఉమారాణి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ప్రసాదిస్తారని త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు అన్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం త్రినిటీ విద్యాసంస్థలలో చదువుతున్న 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాటలతో వైద్య వృత్తి యొక్క విశిష్టతను, అవసరాన్ని కళ్ళకు కట్టినట్లు సిపిఆర్, ప్రథమ చికిత్స, ఆపరేషన్, గాయాలకు కట్టుకట్టడం, స్ట్రెక్చర్ పై తీసుకెళ్లడం, వీల్ చైర్ నడపడం లాంటివన్నీ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు డెంటిస్ట్ పాల్గొని ఈ కార్యక్రమం 20 సంవత్సరముల క్రిందటి నా విద్యార్థి దశను గుర్తుతెచ్చిందని ఆ రోజులను వివరించారు. ఈ కార్యక్రమాన్ని త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు:** జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే వైద్యం రూపంలో పునర్జన్మ ప్రసాదించేది డాక్టర్‌లేనని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. మంగళవారం డాక్టర్స్ దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ నర్మదను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,జనిగల ముత్యాలు,ఆరేళ్ల సైదులు, ముచ్చపోతుల శ్రీనివాసులు,దండు లింగ స్వామి,తీగల స్వామి,యాదయ్య తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో డాక్టర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందించారు. అనంతరం ముఖ్య అతిథి డీసీహెచ్ఎస్ చిన్నానాయక్ మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా పవిత్రమైందని దేవుడిగా భావించి వైద్యులను కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, మాధవచారి, రాజగోపాల్, దేవేందర్, ఉదయ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, హెడ్ నర్స్ రాణి, ల్యాబ్ అనలిస్టు శ్రీనివాస్, రేడియోగ్రాఫర్ శ్రీనివాస్, సిబ్బంది సతీష్, సాయికుమార్, మహేందర్, శ్రీకాంత్, శ్రీరాములు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం లయన్స్ క్లబ్ అఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా అధ్యక్షులు తీరంధాసు జగన్నాథ్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ మెంబర్‌లు డాక్టర్ అవ్వారీ శ్రీనివాస్ ప్రసాద్, డా॥ శ్వేతా ప్రియాంక, డా॥ ఫణిందర్, డా॥ దేప అనిల్‌లను లయన్స్ క్లబ్ సభ్యులు షాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ భవనం ముందు వైద్యులతో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవాప్రధానకార్యదర్శి ఎండి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్స్ డే దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు డాక్టర్స్ వేషాధారణలో తోటి విద్యార్థులకు ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, గుండె పనిచేయు విధానం, బిపి, షుగర్ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గుండె పోటు సమస్యను ఎలా అధిగమించాలో డ్రామా రూపంలో కండ్లకు కట్టినట్లుగా వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఫర్హీన్ సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ప్రభుత్వ ఆసు



పత్రి నందు మంగళవారం జాతీయ డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. డిఎస్‌ఏ అధ్యక్షులు ఎన్‌విటి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్ సభ్యులతో కలిసి డాక్టర్స్ అందరిని శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎన్‌విటి మాట్లాడుతూ డాక్టర్ బిదాన్ చంద్రరాయి జయంతిని ప్రతి సంవత్సరం జులై 01న జాతీయ డాక్టర్స్ డేగా జరుపుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాపోలు నిరంజన్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, అమర్, కరుణాకర్, శాంసన్, భాస్కర్, జయలక్ష్మి, జ్యోతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, వెంకటేష్, శ్రీనయ్య, చైతన్య, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రజా సేవలో డాక్టర్లది



కీలక పాత్ర అని ఆర్ఎంపి వైద్యుడు ఊట్కూరి వేమన్ రెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం స్థానిక నాయకులు వైద్యుడు ఊట్కూరి వేమన్‌రెడ్డికి శాలువాలతో సన్మానం చేసి, ఆయన చేత కేక్‌కట్ చేయించారు. ఈకార్యక్రమంలో చిలువేరు స్వామినందీశ్వర్, రమేష్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, బంజారా సంఘం అధ్యక్షుడు లాలునాయక్, మాజీ ఎంపిటిసి జగన్‌నాయక్, నీలం శ్రీనివాస్‌యాదవ్, వస్కుల బక్కులయ్య, పాండునాయక్, సైదానాయక్, గణేష్, శ్రీనివాస్, నాగేంద్ర పాల్గొన్నారు.

## తొమ్మిది మందికి ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/మానవపాడుః** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో ఎస్సీ బిసి కాలనీలో ఉన్న కొంతమందికి బిఆర్ఎస్ నాయకుడు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి కి తాము పడుతున్న సమస్యలు తెలపగా నిరుపేద ప్రజాసమస్యలు విన్న లక్కిరెడ్డి కర్ణసింహ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డితో ఎమ్మెల్యే విజయుడుతో మాట్లాడి ఎమ్మెల్యే కోటకింద జల్లాపురం గ్రామంలో ఉన్న 9 మంది నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు రావడంతో గృహ లబ్దిదారులు ఆనందంతో తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. గృహ లబ్దిదారుల ఖాళీ ఇండ్ల స్థలాలను ప్రభుత్వ అధికారులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ శ్రీధర్‌రెడ్డి, షక్రియనాయక్, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి, శాంతకుమార్, మద్దిలేటి బీచుపల్లి నాయుడు పాల్గొన్నారు.



## మాజీ చైర్మన్ మున్సిపల్ భవనం కూల్చివేత

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** చండూరు మున్సిపల్ కేంద్రంలో గల మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్నకు చెందిన నిర్మాణంలో ఉన్న భవనాన్ని మున్సిపాలిటీ అధికారులు మంగళవారం ఉదయం కూల్చివేయడంతో స్థానికంగా సంచలనం సృష్టించింది. మున్సిపాలిటీ కమిషనర్ ఎస్ మల్లేశం మాట్లాడుతూ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేని కారణంగా కూల్చివేశామని అన్నారు. భవన యజమాని హైకోర్టుకు ఆర్‌డియంలో వేసిన పిటిషన్ కోర్టులు కొట్టి వేశాయని అందుకే భవనాన్ని కూల్చి వేశామని అన్నారు. మున్సిపాలిటీలో మరో నిర్మాణానికి కూడా అనుమతులు లేవని కూల్చివేతకు అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపాలిటీలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరుః** రెండు సంవత్సరముల వరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దంపతులు గత సంవత్సరం జనవరి నుండి పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా 19వ నెల నిత్యవసర సరుకులను మంగళవరాం నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి శృతి, ప్రిన్సిపాల్ భార్గవ్ , పులిపాటి రాధిక , జెల్ల వివేక్ , బోడ యాదయ్య , బుషిపాక యాదగిరి , బోడ విజయ్ ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ 70 సంవత్సరాల వేడుకలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ఎస్‌బిఐ శాఖ నందు మంగళవారం ఎస్‌బిఐ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవిప్రకాష్, డాక్టర్ కృష్ణ, సిఎం ఫణింద్ర, ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌విటిలు సిబ్బంది, ఖాతాదారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాండునాయక్, చరణ్, శ్రీను, గోపాలకృష్ణ, శాంతానాయక్, సాయికిషోర్, మనిషా, వెంకన్న, శ్రీనయ్య, వెంకట్, రాజకుమార్, ప్రవీణ్, చక్రపాణి, శ్రీకాంత్, కళమ్మ, సుజిత్, ఆంజనేయులు, వెంకటేష్, చైతన్య, వెంకటేశ్వర్లు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి వరం



**ప్రజాపక్షం/నిడమనూరు:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ అంకత సత్యం అన్నారు. మంగళవారం మార్కెట్ మార్కెట్ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఆయన అందజేశారు.

# ప్రగళ్లపల్లి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలి




**-పోడు రైతులకు పట్టాలివ్వాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం :** ప్రగళ్లపల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి దుమ్ముగూడెం మండలాన్ని సస్యశ్యామలం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గంగోలు వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సిపిఐ 20వ మండల మహాసభలో ముఖ్య అతిథిగా ఎస్‌కె సాబీర్ పాషా పాల్గొ న్నారు. మహాసభల సందర్భంగా పార్టీ జెండాను మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం కిలిమి ఎల్లారెడ్డి, పాయం యర్రయ్య అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లా డుతూ దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ ప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని సారవంతమైన నేలను కోల్పోతున్నారన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి సైతం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రగళ్లపల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీటిని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాజెక్టు పేరుతో ఇక్కడ భూములు కోల్పోయితే మరోపోట రైతులు లాభపడుతున్నారని తెలిపారు. ప్రగళ్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా మాత్రమే ఈ ప్రాంత రైతాంగానికి సరైన న్యాయం జరుగుతుందన్నారు. వందలాది బీడు భూములు ఈ పథకం ద్వారా సాగులోకి వస్తాయన్నారు. భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలన్నారు. పోడు సాగుదారులకు సిపిఐ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పలువురు పోడుదారులకు ఇంకా పట్టాలు ఇవ్వలే దని ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. కనీస వసతులైన విద్య, వైద్యం, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనకు సిపిఐ చేసిన పోరాట ఫలితంగానే ఈ ప్రాంతంలో వసతులు సమకూరాయన్నారు. పేదల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనని తెలిపారు. ప్రజల నుంచి సిపిఐని ఎవరు విడదీయలేరన్నారు. స్వామినాథన్ సిఫా రసు మేరకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్య మాట్లాడుతూ పోడు సాగుదారులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతులను పోడు పట్టాలను అందించాలన్నారు. రైతులకు అన్యాయం చేస్తే సిపిఐ పక్షాన పోరాడతామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు, బోల్లోజు వేణు, మడకం ముత్యయ్య, కాక వెంకటేశ్వర్లు, పాయం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

**-తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**
**-అఖిలపక్ష సమావేశంలో నేతలు**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మి క, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో అఖిల పక్ష కార్మిక , రైతు, వ్యవ సాయ, కార్మిక సంఘాల అఖిల పక్ష సమావేశం తోట రామాంజనే యులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వాటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. దేశ సంపదను కార్పొరేట్, అదానీ, అంబానీ లాంటి సంపన్ను లకు కట్టబెడుతూ పేదలపై భారాలు మోపుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు బడ్జెట్‌లో ప్రతి యేటా నిధు లను తగ్గిస్తూ వస్తుందని తెలిపారు. కేంద్ర విధానాల వల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపిం చారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల తొమ్మిదిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు వారు తెలి పారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, సంఘటిత, అసంఘ టిత కార్మికులకు పింఛన్ ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం తేవాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలని, 200 రోజుల పనిదినాలు రోజుకు రూ. 600 వేతనం ఇవ్వాలని కోరుతూ ఈనెల తొమ్మిదిన నిర్వ హించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కొండపర్తి గోవిం దరావు, శింగు నర్సింహారావు, పోటు కళావతి, గాదె లక్ష్మి నారాయణ, సీతామహాలక్ష్మి, కళ్యాణం వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లు, కొత్తా సీతారాములు, మొక్కా శేఖర్ గౌడ్, ఎండివై పాషా, మరీదు నాగేశ్వర రావు, కె. శ్రీనివాస్, మోహన్‌రావు, పటేల్, నరాల నరేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాంక్ సేవలపై అవగాహన

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధి లోని భీమవరం, ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మాము నూరుశాఖ మేనేజర్ మహమ్మద్‌గులాబ్ దస్త గిరి బ్యాంకు సేవలపై అవగాహన కల్పిం చారు. జీరో బ్యాలెన్స్‌తో మా బ్యాంక్ నందు అకౌంట్ తీసుకుని నెలకు రూ.100 నుంచి పొదుపు చేసుకోవచ్చునని, మినిమం లక్షరూ పాయల వరకు ట్రాన్సాక్షన్ చేయవచ్చుని అన్నారు. అదేవిధంగా ప్రధాన మంత్రి ఇన్సూరెన్స్ స్కీమ్‌ను వివరించి, ఈ స్కీమ్‌ను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జ్యోతి, కాంప్లెక్స్ సెక్రటరీ అనుమోలు కోటేశ్వరరావు, టిజిబి బ్యాంక్ క్యాషియర్ హర్షవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌ఏను సన్మానించిన సిపిఐ శ్రేణులు




**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం :** డాక్టర్ తెల్లం వెంకట్రావును భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు జాతీయ వైద్యుల దినోత్సవం సంద ర్భంగా ఘనంగా సన్మానిం చారు. మంగళవారం జరిగిన సిపిఐ 20వ మండల మహ సభకు విచ్చేసిన ఎంఎల్‌ఏ తెల్లం వెంట్రావును సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్య, మహిళా సంఘం నాయకురాలు మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, మండల నాయకులు రావులపల్లి రవికుమార్, బోల్లోజు వేణు, తాడిపూడి రమేష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కనీస మౌలిక సదుపాయాలు లేని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జన్మించిన ఎంఎల్‌ఏ డాక్టర్ వెంకట్రావు వైద్య వృత్తిని ఎంచుకుని ఏజెన్సీ ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు. భద్రాచలం నుంచి ఎంఎల్‌ఏగా గెలుపొంది ప్రజా సేవలో సైతం తన వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ పేదల పక్షాన ఎర్ర జెండాలు నిరంతరం పని చేస్తాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేక ఉద్యమాలు చేపట్టి ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కల్పించిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పార్టీ సానుభూతి పరులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అప్రమత్తం ఎక్కడ?



**ప్రజాపక్షం/ఉండవెల్లి:** ఉపరితల ద్రోని ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు అధికారుల అప్ర మాత్రలు లేకపోవడం గుంతలో నీళ్లు మురికి నీళ్లు ఆగి గ్రామాల్లోని అప్రశు భ్రత ఏర్పడుతుంది. గ్రామాల్లోనూ పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండాల్సి ఉండగా పట్టణాల్లో నివాస కేంద్రాలు ఏర్పాటు చేసుకొని అవసరం ఉన్నప్పుడే గ్రామాల్లో వచ్చి విధులు నిర్వహించే పరిస్థితి నేడు కనబడుతుంది. వానాకాలం వర్షాలు పడుతున్న సమయంలో గ్రామంలో ఉండే పర్యవేక్షణ చేయాల్సి ఉండగా అటువంటి దుస్థితి నేడు కనపడటం లేదు మండ లంలోని సోమవారం నుంచి 12.8 ఎంఎం వర్షం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పైన పడుతున్న వర్షాలకు కృష్ణ తుంగ భద్ర నదుల్లోకి వరద నీళ్లు చేరి ప్రవాహం పెరిగింది. సమీప గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉండాల్సిన అధికారులు పట్టించుకోకుండా ఉండ డంతో ప్రమాదము సంభవించే అవకాశాలు ఉన్నాయి. మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలన 2009 సంవత్సరంలో వరదల ప్రభావం వల్ల 12 గ్రామాలు నీటి ముని గాయి. దీనితో జనాలందరూ అధికారులు ప్రభుత్వం స్పందించి గ్రామాల్లోని అధికారులు మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# స్మార్ట్‌కిడ్జ్‌లో డాక్టర్స్ డే

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా చిన్నారులు వైద్యుల వేషధారణతో పలు రకాల వైద్య సేవలను అందిస్తూ ఆకట్టుకున్నారు. వివిధ రకాల వైద్య పరీక్షల నమూనాలను చిన్నారులు పరీక్షించారు. థర్మామీ టర్‌తో జ్వరం పరీక్షించడం, ముక్కు, చెవులు, నాడిని పరీక్షించి వైద్య సలహాలు అందించడం, ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు నిర్వహించే నమూనాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా పాఠ శాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వైద్యులు ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణా లను కాపాడుతూ రక్షిస్తున్నారన్నారు. కరోనా సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వైద్యులు వేలాది మంది ప్రాణాలు కాపాడి ప్రాణదాతలయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో డాక్టర్స్ డే

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాబిశెట్టి ఆసుపత్రి వైద్యులు జాబిశెట్టి గౌతమ్, సాయిరాం ఆసుపత్రి వైద్యులు సునీల్ కుమార్ జంగాల తదితరులను త్రివేణి పాఠశాల యజమాన్యం, విద్యార్థులు కలిసి స్వీట్లు అందించి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వీరేంద్రచౌదరి మాట్లాడుతూ మనకు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వైద్యుని వద్దకు వెళ్తామని తెలిపారు. ప్రతి వృత్తికి ఒక సమయం ఉంటుంది కానీ వైద్యులకు మాత్రం సమయం ఉండదని 24 గంటలు ప్రజల ఆరోగ్యం కోసం సేవలు అందిస్తారని తెలిపారు. కరోనా సమయంలో వైద్యులు అందించిన సేవలు మరువ లేనివన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులు మన పాలిట దైవాలని వారిని గౌరవించాలన్నారు. విద్యార్థులు వివిధ డాక్టర్ల వేషధారణలతో వైద్య పరికరాల ప్రదర్శన నిర్వహించి వాటి యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్‌వో మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురంమున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెంలో గల రైతు వేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. దీనికి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.సరిత హాజరై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. ఉమానాగేష్, వ్యవసా విస్తరణాదికారులు వంశీ, ఆదర్శ్, నజ్మాకౌసర్, రైతు అనుముల రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా మండల పరిధిలోని బి.గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రధాన వైద్యాధికారి డా. అవినాష్ ని ఏఐటీయూసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ పార్టీ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, బిల్డింగ్ అండర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కంచి శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు ఆసుపత్రి కార్మికులు ఘన సన్మానం

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులు నవ్య కాంత్, మౌనిక లను ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్మికులు మంగళవారం శాలువాలు, బొకే లతో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ వైద్యులు ప్రత్యక్ష దైవాలు అని ప్రాణాపాయంతో వచ్చిన వారికి పునర్జన్మను ఇస్తు న్నారని వారు కనపడే దేవుళ్ళని సాంకేతిక పరిజ్ఞానంతో వైద్యాన్ని అందిస్తూ ప్రజలకు అండగా ఉంటున్నారని వారు పేర్కొన్నారు. సమాజంలో అనేక వ్యాధుల పట్ల అవగాహనలు వైద్యం చేస్తూ ప్రజల కు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు దామాల దయాకర్ రావు, ఏఐటీయూసీ నాయకులు వంశీ, నాగమణి, నిర్మల లక్ష్మీ ప్రసన్న, ప్రమోదు, కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.